క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నెక్కొండ : మండలంలోని గుండ్రపల్లిలో మసీదు నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా షేక్ యాకూబ్, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ ఇమామ్, కార్యదర్శిగా అజ్మత్, కోశాధికారిగా షేక్ సఫీర్, కమిటీ సభ్యులుగా పటాన్ సలీంపాషా, పటాన్ రిజ్వాన్, లాలూ, కమల్, షేక్ అలీ, యాకూబ్, అబ్దుల్, షరీఫ్. తదితరులు ఎన్నికయ్యారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ..


వెంకటేశ్వర్లు


నాగ భూషణ్

నల్లబెల్లి : ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా నీల వెంకటేశ్వర్లు గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దేవా సుధీర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారిగా మురికి మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లబెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మురికి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వెలగందుల పూర్ణచందర్, కోశాధికారిగా శివరాత్రి శ్రీనివాస్, వాసవీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా రామిని సంతోష్, ప్రధాన కార్యదర్శిగా దేవ నాగరాజు, కోశాధికారిగా మురికి అక్షిత్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం



గీసుకొండ : గీసుకొండ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు ఆగస్టు 29న గుండెపోటుతో మృతిచెందిన అశోక్‌కుమార్ కుటుంబానికి మామునూరు ఏసీపీ ఆధ్వర్యంలో రూ.60 వేల ఆర్థికసాయం అందించారు. ఆదివారం అశోక్‌కుమారు దశదిన కర్మ కార్యక్రమానికి మామునూరు ఏసీపీ సతీష్‌బాబు, గీసుకొండ సీఐ కె.రామకృష్ణ ఎస్సైలు వెంకన్న, ఏ.శ్వేత, సిబ్బంది హజరై పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేట రైతువేదికలో ఆదివారం నిర్వహించిన మహిళా సంఘాల వార్షిక మహాసభకు ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి హాజరయ్యారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగ తిరుపతిరెడ్డి, ఎడ్ల అరుణ, వీఓఎలు, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

వర్ధన్నపేట/గీసుకొండ : వర్ధన్నపేటకు చెందిన చీటూరి అశోక్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పని చేస్తున్నాడు. ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్‌ను ఆశిస్తూ హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. అలాగే గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న పరకాల నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు.

శిథిలావస్థలో లోలెవల్ కాజ్‌వే

- ప్రమాదాల బారిన వాహనదారులు
- విరిగిన డివైడర్లు, భారీ గుంతలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


ప్రమాదకరంగా ఉన్న లోలెవల్ కాజ్‌వే

చెన్నారావుపేట : కాజ్‌వే శిథిలావస్థకు చేరగా పైన పెద్ద బుంగ పడింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి.. దీంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా ఎవరు పట్టించుకోవడం లేదు. రాత్రి వేళల్లో పెద్ద వాహనాలు పక్క నుంచి వస్తే ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనదారులు లైట్ వెలుతురుకు కాజ్‌వే పై నుంచి పడి తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. శిథిలావస్థలో ఉన్న కాజ్‌వేను తొలగించి నూతన వంతెన నిర్మించాలని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

నెక్కొండ-నర్సంపేట ప్రధాన రోడ్డులోని చెన్నారావుపేట శివారు పాత ముగ్దుంపురం గ్రామం వద్ద లోలెవల్ వంతెన శిథిలావస్థకు చేరింది. పెద్ద గుంతపడి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. నిత్యం ఈ రహదారి గుండా పాపయ్యపేట మీదుగా బోజేర్వు, ఉప్పరపల్లి మీదుగా వరంగల్, నెక్కొండ, తొర్రూరు, మహబూబాబాద్‌తో పాటు సుదూర ప్రాంతాలకు బస్సులు వెళ్తున్నాయి. అలాగే లారీలు, డీసీఎంలు, కార్లతో పాటు పలు ప్రైవేట్ వాహనాలతో రాత్రి పగలు రద్దీగా ఉంటుంది.

కానరాని రక్షణ గోడలు

కాజ్‌వేకు రెండు వైపులా రక్షణ గోడలు (డివైడర్లు) లేక ద్విచక్ర వాహనాదారులు పైనుంచి పడి ఇద్దరు వ్యక్తులు రాత్రంతా ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడి చికిత్స పొందుతున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో చెరువులు నిండి మత్తళ్లు పోస్తున్న సమయంలో కాజ్‌వే పై నుంచి వరద ఉధృతంగా ప్రవహించి రాకపోకలు నిలిచిపోతున్నాయి. రెండేళ్ల క్రితం వరద ఉధృతిలో లారీ ఇరుక్కుపోయింది. అలాగే గర్భిణులు, రోగులు అవస్థలు పడుతున్నారు.

కాజ్‌వేపై గండి..

వరద ఉధృతితో కాజ్‌వే రోడ్డుపై గండి పడింది. దాని చుట్టు ఆర్అండ్‌బీ అధికారులు హెచ్చరికగా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ప్రమాదాలను నివారించేందుకు అధికారులు, పాలకులు స్పందించి నూతన వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నూతన వంతెన నిర్మించాలి



పాత ముగ్దుంపురం శివారులోని లోలెవల్ కాజ్‌వేపై గండి పడింది. కర్రలు, చెట్ల కొమ్మలు పెట్టి ప్రమాదకరంగా ఉందని చూపిస్తున్నారు. కాజ్‌వే పైకి రాగానే భయం భయంగా వాహనం నడపాల్సి వస్తుంది. ప్రమాదాలు జరగక ముందే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన వంతెన నిర్మించాలి.

-ననుమాస కళాధర్, జీపు డ్రైవర్

ఎప్పుడు కూలుతుందో తెలియదు

చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన లో లెవల్ కాజ్‌వే శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికి ముగ్గురు ప్రయాణికులు కాజ్‌వే పై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. వాహనాలు సైతం పడ్డాయి. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. వెంటనే అధికారులు స్పందించి వంతెన నిర్మించాలి.

- గాండ్ల అరుణ్

కళాకారులకు అండగా ప్రభుత్వం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నర్సంపేట : కవులు, కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సీనియర్ సిటిజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గానకోకిల మద్దికాయల రాంబాబు కళాకారుల బృందం మధురగీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాకతీయ కళావేదిక సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు నల్లమనోహర్ రెడ్డి, డాక్టర్ అర్షనపల్లి మోహన్ రావు, నాగెల్లి వెంకట్‌నారాయణ గౌడ్, ఎండీ పాషా, నాగిశెట్టి ప్రసాద్, రాణా ప్రతాప్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మేర్గ లక్ష్మణ్ బాబువడ్ల కొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

దుగ్గొండి మండలంలోని మందపల్లి, మల్లంపల్లి, రేబెల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలతో పాటు పలువురు బీఆర్ఎస్ లో చేరారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, సుకినే రాజేశ్వర్ రావు, నాయకులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు


రౌడీషీటర్ ఇంటిని తనిఖీ చేస్తున్న ఎస్సై, పోలీసులు

వర్ధన్నపేట : శాంతిభద్రతల రక్షణలో భాగంగా ఆదివారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల ఇళ్లను ఎస్సై ప్రవీణ్‌కుమార్, పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు రౌడీ షీటర్ల స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు వారు నిర్వహిస్తున్న కార్యకలాపాలను వారి కుటుంబ సభ్యులతో పాటు ఆ వీధిలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దని, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఎలాంటి చర్యలకు పాలప్డిన కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీ షీటర్లను హెచ్చరించారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట


నియామక పత్రం అందజేస్తున్న బాధ్యులు

నెక్కొండ : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య అన్నారు. మండలంలోని అప్పల్‌రావుపేటలో ఆదివారం జిల్లా కోఆపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ వి.జ్యోతి ఎన్నికల అధికారి సమక్షంలో గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహిళ విభాగం కమిటీ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా గడ్డల కవిత, ఉపాధ్యక్షులుగా గడ్డల విజయ, కార్యదర్శిగా చెలకలపల్లి లలిత, డైరెక్టర్లుగా చెలకలపల్లి పద్మ, దొంతరబోయిన అరుణ, మారబోయిన అనిత, కాశమ్మ, రమ, సింగం కనకతార ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మారబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు సింగం రాజు, నాయకులు మారబోయిన లక్ష్మీనారాయణ, చంద్రయ్య, చెలకలపల్లి రఘు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం పనులు ప్రారంభం


ఖానాపురం: పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ


చెన్నారావుపేట: పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో గృహలక్ష్మి పథకాన్ని సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నల్ల వినోద, వైనాల అనిత, మార్గం సరోజనల ఇంటి నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపీటీసీ ధరావత్ శ్రీను, సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, చింతం మహేందర్, రాజశేఖర్, లక్ష్మణమూర్తి, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ 'గృహలక్ష్మి'

ఖానాపురం : అర్హులైన ప్రతీ ఒక్కరికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తామని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మరావుపేటతో పాటు పలు గ్రామాల్లో గృహలక్ష్మి కింద ఎంపికైన ఇంటి నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల నేతృత్వంలో సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికి అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల జాతర సాగుతోందని, విభిన్న పథకాల అమలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రజలకు సరైన రీతిలో పథకాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన జలగం శేఖర్‌సుజాతకు గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణ పనులను సర్పంచ్ చింతపట్ల మాలతి ఆదివారం ప్రారంభించారు. ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, రంగుకుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీసీ సింహగర్జన' సభకు తరలిన నాయకులు



ఐనవోలు : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బీసీల సింహగర్జన మహాసభకు మండలం నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అమరవాది రవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలను అణచివేస్తున్న తీరును, వారి వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు నకరకంటి రవీందర్, బుర్ర సుధాకర్, మెరుగు ప్రణయ్, ఉప్పుంతుల రవీందర్, బుర్ర సుధాకర్, రఘు, రవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొరం అక్రమ దందా..

- డయల్-100కు స్పందించని పోలీసులు
- స్టేషన్ ఎదుట నుంచే మొరం తరలింపు

చెన్నారావుపేట : రాత్రి వేళల్లో మొరం అక్రమ దందా జోరుగా సాగుతుంది.. మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. సంబంధిత వ్యక్తులు రూ.600 నుంచి రూ.1,000 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. మొరం అక్రమంగా తరలిస్తున్నారని కాలనీ వాసులు డయల్-100కు సమాచారం అందించిన పోలీసులు పట్టించుకోకపోవడం విశేషం. అంతేకాకుండా తమకు సంబంధం లేదని రెవెన్యూ అధికారులకు కాల్ చేసి చెప్పుకోవాలని ఉచిత సలహా ఇవ్వడండ వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట నుంచే మొరం వాహనాలు వెళ్తున్న, సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోతే మొరం దందాను ఆపేదెవరని అడుగుతున్నారు. పోలీసులు పట్టించుకోకపోవడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


చెన్నారావుపేట: పోచమ్మ బోనాలతో వెళ్తున్న మహిళలు


సంగెం: షాపూర్‌లో..

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో వెళ్లి పోచమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ముగిసిన పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

సంగెం : మండలంలోని షాపూర్‌లో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిత్యపూజలు, తీర్థప్రసాద వితరణ జరిగింది. అనంతరం మహిళలు బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సుదర్శన్ రెడ్డి, సారంగపాణి, సట్ల రాజు, దుర్గారావు, డాక్టర్ విజయచందర్‌రెడ్డి పోచమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు.


వర్ధన్నపేట: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


సంగెం: మొండ్రాయిలో ..


పర్వతగిరి: నివాళులర్పిస్తున్న సర్పంచ్

వీరవనిత చాకలి ఐలమ్మ

భూమి , భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని బీఆర్ఎస్, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్ వర్క్


నర్సంపేట: చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు


రాయపర్తి: కొండూరులో..


ఖానాపురంలో..


నల్లబెల్లిలో..



నెక్కొండ: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


సంగెం: నివాళులర్పిస్తున్న రజకసంఘం నాయకులు

పంచాయతీ కార్మికులకు జీతాలేవి?

- ఎనిమిది నెలలుగా వేతనాలు బంద్
- పోషణ భారంగా జీపీ కార్మికులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


వేతనాలు ఇవ్వాలని వినతిపత్రం ఇస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఖానాపురం : గ్రామాల్లో పంచాయతీలను శుభ్రపరచడంలో జీపీ కార్మికుల బాధ్యత కీలకం.. రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత కోసం కుస్తీపడుతూనే ఉంటారు..గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో నిత్యం శ్రమిస్తూనే ఉంటారు.. కానీ వీరి పట్ల అధికారులు మాత్రం కనికరం చూపడం లేదు.. వారికి అందాల్సిన జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఖానాపురం మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రతీ నెల జీతాలు అందించాల్సి ఉన్నప్పటికి ఎనిమిది నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. జీతాలు అందకపోవడంతో అప్పులు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ప్రజా ప్రతినిధులను అడిగినా వారు సైతం పట్టించుకోకపోవడంతో జీపీ కార్మికులు, కారోబార్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పది గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న సుమారు 30 మంది కార్మికులకు వేతనాలు అందడం లేదు. అయోధ్యనగర్, వేపచెట్టుతండాలో ఎనిమిది నెలలుగా, ధర్మరావుపేట, బోటిమీదితండాలో ఏడు నెలలుగా, మనుబోతులగడ్డ, భద్రుతండా, రంగాపురం, నాజీతండాలో ఐదు నెలలుగా, బండమీది మామిడితండాలో నాలుగు నెలలుగా, అశోక్‌నగర్‌లో రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు రావాల్సిన వేతనాలు ఇప్పించాలని వేడుకుంటున్నారు.

ఐదు నెలలుగా వస్తలేవు



ఐదు నెలలుగా జీతాలు రావడంలేదు. గ్రామ పంచాయతీలో అడిగితే డబ్బులు లేవంటున్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎవరూ పట్టించుకోవడంలేదు. ప్రతీ రోజు గ్రామ పంచాయతీలో పనులు మాత్రం చేస్తున్నాం. అధికారులు స్పందించి జీతాలివ్వాలి.

- సూర రాజు, కారోబార్, మనుబోతులగడ్డ

చాలా ఇబ్బందిగా ఉంది



ఎనిమిది నెలలుగా వేతనాలు రావడంలేదు. పనులు మాత్రం రోజుమాదిరిగానే చేస్తున్నాం. ఇంట్లో పూటగడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. జీవన విధానం కోసం అప్పులు కూడా చేసుకోవాల్సి వస్తుంది. మా పట్ల నిర్లక్ష్యం చేయడం బాధాకరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయించి ఆదుకోవాలి.

- భూక్యా పంతులు, పారిశుద్ధ్య కార్మికుడు

ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు ఆహ్వానం

ఐనవోలు : ఐనవోలు ఆలయంలో 12,13 తేదీల్లో నిర్వహించే ద్వాదశ నదీ తీర్థ సంగ్రహణ సహిత జలాభిషేక నైమిత్తికోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యేను హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఈఓ ఆయనను శాలువాతో సత్కరించి అభిషేకానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ.. దేశంలోని 12 ప్రముఖ పుష్కర నదుల నుంచి, మూడు సముద్రాల నుంచి జలాన్ని సేకరించామన్నారు.

ఐనవోలు మండలంలోని నర్సింహులగూడెంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన, పోచమ్మ బోనాలకు ఆదివారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరయ్యారు. ఈ మేరకు బోనం ఎత్తుకుని మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి సామూహికంగా ఆలయం వద్దకు వెళ్లి బోనం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.